**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాజా ఎలాంగో**

**క్రిమినల్ అప్పీలు నెంబరు.703/2016**

**తీర్పు:**

1. క్రిమినల్ అప్పీలు నెం.49/2008లో 21-07-2008న ప్రిన్సిపల్ సెషన్సు జడ్జి,పశ్చిమ గోదావరి, ఏలూరు జారీ చేసిన తీర్పుకు వ్యతిరేకంగా ప్రభుత్వముచే ఈ అప్పీలు దాఖలు చేయబడినది .

2. ప్రాసిక్యూషన్ కేసు ఈ క్రింది విధముగా ఉంది:-

తేదీ.06-12-2004న సుమారు రాత్రి 7:00 గంటలకు, తన కొడుకుతో పాటుగా పి.డబ్ల్యు-1, పోలీసు స్టేషనుకు వచ్చి, సుమారు 20 సంవత్సరాలు క్రిందట ఎ-1తో తన వివాహం జరిగినట్లు, మరియు వివాహం తరువాత ఆమెకు ముగ్గురు కుమారులు కల్గినట్లు, ఆరోపించుచూ ఫిర్యాదు చేసెను. ఎ-1 రిజర్వు పోలీసు కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు, ఎ-2, ఎ-1 యొక్క ఉంపుడు గత్తే.ఎ-2తో, ఎ-1 అక్రమ సంబంధం పెంచుకున్నాడు మరియు పి.డబ్ల్యు-1ను డబ్బు కోసం వేధించుట మొదలు పెట్టి, ఆమెను చాలా సార్లు కొట్టడం ద్వారా ఇంటి నుండి బయటకు పంపివేసెను.ఎ-1, ఎ-2ను పోలీసు క్వార్టర్ కు తీసుకువచ్చి, 2004లో ఇంట్లో ఉంచుకున్నాడు మరియు పి.డబ్ల్యు-1 యొక్క గట్టిగా వ్యతిరేకత తర్వాత అమీనా పేట, ఏలూరులో ఎ-2తో వేరు కాపురం పెట్టినాడు.ఇది

ఉండగా, 06-12-2004న సుమారు సాయంత్రం 5.30 గంటలకు ఎ-1 ఇంటికివచ్చి ఆమెను ఇంటి నుండి వెళ్లిపోవల్సిందని కోరెను. ఆమె తిరస్కరించగా, అతను తన బెల్టును తీసి, మరియు ఇంటిని మూసివేసి ఆమెను విచక్షణారహితంగా కొట్టాడు. ఇరుగు పొరుగు వారు కలుగచేసుకోగా, వారిని ఎ-1 తిట్టి, పి.డబ్ల్యు-2ను ఇంటి నుండి గెంటి వేసెను. ఆమె ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయబడినది మరియు దర్యాప్తు చేయబడినది. దర్యాప్తు పూర్తైన తదుపరి, ఆరోపణ పత్రము దాఖలు చేయబడినది.

3. ఐ.పి.సి.498-ఎ మరియు 323 క్రింద ప్రాజ్ఞ మొదటి తరగతి ప్రత్యేక జుడీషియల్ మేజిస్ట్రేట్ పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు కేసును నమోదు చేశారు. నిందితుని పైన పేర్కొన్న ఆరోపణలపై పరీశిలీంచినప్పుడు, వారు దానిని ఒప్పుకొనలేదు. మరియు విచారణను కోరెను.

4. విచారణ క్రమంలో, పి.డబ్ల్యు.లు.1 నుండి 11లు పరీక్షించబడినవి. మరియు ప్రాసిక్యూషన్ తరపున ఎక్స్. పి. 1 నుండి పి 8 ను గుర్తించబడినవి.నిందితుల తరపు నుండి ఎటువంటి మౌఖిక మరియు లిఖిత పూర్వక సాక్ష్యాధారములు సేకరించబడలేదు.

5. మౌఖిక మరియు సాక్ష్య పత్రముల మదింపు తరువాత, ఐ.పి.సి.సెక్షన్లు

323 మరియు 498–ఎ క్రింద నేరముపై, ఎ–1 ను దోషిగా నిర్ణయించి మరియు పైన చెప్పిన నేరములపై ఆక్రమములో అతనికి ఐదు నెలల కఠిన కారాగారము మరియు ఒక నెల జైలు శిక్ష విధించినది. ఎ–2 నిర్ధోషిగా బయట పడినది. విచారణ కోర్టు యొక్క నేర నిర్ధారణ మరియు శిక్షవిధింపు వలన వ్యధితుడైన ఏ.1 క్రిమినల్ అప్పీలు నెంబరు.49/2008 అను అప్పీలును ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి, ఏలూరు నందు దాఖలు చేసెను.ఐ.పి.సి. సెక్షన్లు 498–ఎ మరియు 323 క్రింద నేరముపై, ఎ–1 పై విచారణ కోర్టు యొక్క నేర నిర్ధారణ మరియు శిక్ష విధింపులను రద్దు, చేస్తూ ప్రాజ్ఞ సెషన్సు న్యాయమూర్తి అప్పీలును అనుకూలంగా పరిష్కరెంచెను. ఎ–1 యొక్క నిర్ధోషిత్వ ఉత్తర్వు వలన నష్టపడిన ప్రభుత్వము ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

6. వాదనలు వినిన తదనంతరము, రికార్డులోని సాక్ష్యములు పరిశీలించబడినవి.

7. ప్రాసిక్యూషన్ వారి సాక్ష్యములు ఎ–1 యొక్క నేరమును రుజువు చేయుచున్నదని మరియు క్రింది అప్పీలు సంబంధిత కోర్టు సరియైన సమగ్ర దృష్టితో సాక్ష్యమును మదింపు చేయలేదనియు మరియు ఎ–1ను నిర్ధోషిగా నిర్ణయమునకు క్రింది అప్పీలు సంబంధిత కోర్టు నమోదు చేసిన కారణములు సమర్ధనీయము కాదు.

8. ఈ క్రింది ఆధారములపై ప్రాజ్ఞ ప్రిన్సిపాల్ సెషన్సు జడ్జి, ఏలూరు నిందితుని నిరపరాధిగా నిర్ణయించెను:

1) స్వతంత్ర సాక్షులుగా చూపబడిన పి.డబ్ల్యూలు.3 నుండి 7లు ప్రతికూల సాక్షులుగా మారినారు మరియు ప్రాసిక్యూషన్ కేసును బలపర్చలేదు.

2) ఎ–1 యొక్క భార్యయైన పి.డబ్ల్యు–1, తన ప్రధాన పరీక్షలో ఎ–1, ఎ–2తో అక్రమ సంబంధం పెంచుకున్నట్లు, మరియు పి.డబ్ల్యు.1ను వేధింపులకు గురిచేసెను మరియు బెల్టుతో అతను ఆమెను కొట్టి గాయపర్చెననియు మరియు ఇంటి నుండి గెంటివేసినని ఆమె వాంగ్మూలములో పేర్కొనెను. కానీ, ప్రతి–పరీక్షలో ఈ ఆరోపణలను ఎ–1 కాదని నిరూపించలేకపోయెను. కానీ, ప్రతి–పరీక్షలో ఈ ఆరోపణలను ఎ–1 కాదని నిరూపించలేకపోయెను. పి.డబ్ల్యు.1 తన యొక్క ప్రతి పరీక్షలో, తన ఫిర్యాదులో గానీ, లేక పోలీసు నమోదు చేసిన వాంగ్మూలములో గానీ, తాను సాక్షుల పేర్లను తెలుపలేదని పేర్కొనెను.

3) ఎ–1 పై చేయబడిన ఆరోపణలు, ఆమె యొక్క

సాక్ష్యములో పిడబ్ల్యు-1చే బలపర్చబడలేదు.ఇటువంటి సాక్ష్యములోని లోపములు వైరుధ్యములుగా ఉండును. అందువలన, క్రింది అప్పీలు సంబంధిత కోర్టు ఎ-1 పక్షమున సంశయ లాభమును అందించినది.

4) సాక్ష్యములో మాట్లాడినట్లుగా, డాక్టరు తాను 06-12-2004న పి.డబ్ల్యు.1ను పరీక్షించినట్లు మరియు ఎక్జిబిట్ పి.7లో గాయ ధృవీకరణ పత్రాలలో పేర్కొన్నట్లుగా గాయములను చూసినట్లు, అవి ఎ-1 వల్ల బేల్టుతో కొట్టినవిగా వెల్లడి కాలేదు. పి.డబ్ల్యు.1 కల్గిన గాయములకు సంబంధించి పరస్పర వైరుధ్యముగా ఉన్నవి.

9. క్రింది అప్పీలు కోర్టు యొక్క పరిశీలనలు మరియు పి.డబ్ల్యు-1 యొక్క సాక్ష్యమును పరిగణనలోనికి తీసుకొనుచూ ఎ-1 యొక్క నేరము అన్ని సమంసజమైన సందేహములను నివృత్తి చేయుటలో ప్రాసిక్యూషన్ విఫలమైనదని ఈ కోర్టు అభిప్రాయము మరియు అందువలన, ఐ.పి.సి. సెక్షన్లు 498-ఎ మరియు 323 క్రింద ఎ-1ను నిర్ధోషిగా అప్పీలు కోర్టు పేర్కొన్నది. క్రింది అప్పీలు కోర్టు తీర్పులో జోక్యం చేసుకొనుటకు ఈ కోర్టు సుముఖముగా లేదు.

10. తదనుసారంగా, క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడినది . ఫలితంగా ఏవైనా ఇతర పిటిషన్లు పెండింగులో ఉంటే అవి కొట్టి వేయబడినవి.

**న్యాయమూర్తి రాజా ఇలాంగో**

1 ఆగస్టు, 2016